# ముగిసిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు


**-ముఖ్యఅతిథిగా జిల్లా అదన కలెక్టర్ లోకల్ బాడీ రాజా గౌడ్**



జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) జిల్లా యువజన క్రీడల శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజా గౌడ్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ లు విచ్చేశారు ఇట్టి కార్యక్రమంలో 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో జానపద నృత్యంలో మొదటి స్థానం హారిక అండ్ గ్రూప్ తాటిపల్లి గురుకుల పాఠశాల ద్వితీయ స్థానంలో సాత్విక అండ్ గ్రూప్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జగిత్యాల స్టోరీ రైటింగ్ లో మొదటి స్థానం గాయత్రి ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానం జుఫిష నాజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జగిత్యాల ప్రకటనలో మొదటి స్థానంలో జుఫిషన్నాస్ ద్వితీయ స్థానంలో హుదా ఫాతిమా కవిత్వం పోటీలలో మొదటి స్థానం గాయత్రి ద్వితీయ స్థానంలో మేఘన తాటిపెల్లి సైన్స్ మేళలో మొదటి స్థానం ఆర్యన్ కుమార్ సింగ్ ద్వితీయ స్థానంలో అవినాష్ లు గెలుపొందారు వీరికి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే యువజన ఉత్సవాలకు పంపిస్తామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కోరు కంటి రవికుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే రాము మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్ జిల్లా పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ చిట్టిపల్లి సుధాకర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్ విజయ్ విక్రమ్ రెడ్డి కోట మధుసూదన్ సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు మొదటి ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుకరించారు

# కోరుట్ల శ్రీ సరస్వతి శిశుమందిర్ లో వందేమాతరం గీతాలాపన





కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా విద్యాశాఖ సూచనలు పాటిస్తూ కోరుట్ల శ్రీసరస్వతి శిశు మందిర్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర పోరాటంలో బంకిం చంద్ర ఛటర్జీ ప్రజలలో దేశభక్తిని స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజ పరచడానికి వందేమాతరం గేయాన్ని రచించి ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారనీ తెలియజేశారు ఇట్టి స్ఫూర్తిని కొనసాగిస్తూ అందరూ మన భరతమాతకు మనస్ఫూర్తిగా వందనం చేయాలని అందరూ ఐక్యంగా ఉంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడానికి కార్యోన్ముకులు కావాలని నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రబంధకారిని సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు**




కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) సైబర్ జాగ్రోక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సును గురువారం కోరుట్ల పట్టణ పి ఆర్ బి ఎం జూనియర్ కాలేజీలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు రానున్న రోజుల్లో ఎవరు కూడా సైబర్ బారిన పడకుండా వారి డబ్బులు పోగొట్టుకోకుండా యువతను ఉద్దేశించి మాట్లాడారు భవిష్యత్తులో ఎవరైనా సైబర్ నేరానికి బాధితులు అయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు యువత ఈ మధ్యకాలంలో గంజాయి డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు అనర్థాల గురించి క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పి ఆర్ బి ఎం కళాశాల ప్రిన్సిపాల్ పోతాని ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కరాటే పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించిన హీరో సుమన్

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పవన్ కరాటే అకాడమీ డిసెంబర్ 7 నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్ ను కరాటే లెజెండ్ సినీ నటుడు సుమన్ ఆవిష్కరించారు శుక్రవారం కరీంనగర్ లో జరిగిన ఆవిష్కరణ పై స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ ప్రకటన జగిత్యాల లో విడుదల చేశారు పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7 నుంచి 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను స్థానిక పొన్నాల గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కరాటే వీరులు ఈ పోటీలకు హాజరువుతారన్నారు ఈ పోటీల బ్రోచర్ ను నటుడు సుమన్ చేతుల మీదుగా



ఆవిష్కరణ చేయించడం సంతోషకరమన్నారు ఈకార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్ జగిత్యాల కరాటే ఛైర్మన్ మర్రిపెల్లి లింగయ్య సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్ కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో వందేమాతరం జాతీయ గేయం ఆలాపన



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రామ్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వందేమాతరం జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సామూహికంగా వందేమాతరం జాతీయ గేయం ఆలపించారు గేయ రచయిత బంకిన్ చంద్ర చటర్జీకి నివాళులర్పించారు అనంతరం జాతీయ జెండాను ప్రదర్శించారు వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర ఉద్యమం ఊహించలేము అని తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా గొప్ప స్ఫూర్తిని ఉద్యమకాంక్షను వందేమాతర గేయం భారతీయుల్లో రగిలించింది అన్నారు వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారమని తెలిపారు స్వాతంత్రోద్యమంలో వందేమాతరం ఆలపించడం ఒకరినొకరు వందేమాతరం అని పలకరించుకోవడం వల్ల వందేమాతరం ఉద్యమం అని పిలిచారన్నారు వందేమాతరంను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో నీలి శ్రీనివాస్ మల్యాల మారుతి గాంధారి శ్రీనివాస్ ఉత్కం శ్రీధర్ సిరిమల్లె రాజశేఖర్ చిట్కూరి మహేష్ కాసోజి ప్రతాప్ వీరేందర్ ఎలేటి రాజేందర్ గంగారం తదితరులు పాల్గొన్నారు

# సామూహిక వందేమాతరం గీతాలాపన

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**






జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థలు స్థానిక సంస్థలు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం గీతా ఆలాపన




కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బంకిన్ చంద్ర చటర్జీ ని స్మరించుకుంటూ కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామపంచాయతీ ఆవరణలో వందేమాతరం గీత ఆలపన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొని దేశభక్తి నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు సరికెల నరేష్ తుపాకుల రాజేశం పుదరి నర్సయ్య సంద మహేష్ జాగర్ల మహేష్ జాగర్ల రెడ్డి పత్తిపాక రాజు గుండవెని రాజలింగం ఆది ఎర్ర మల్లయ్య డాక్టర్ మల్లేశం కోటె లింగం సట్ట రాజం శివ నూరి లింగం కారోబార్ రంగు రాజేష్ ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి నవీన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం జాతీయ గేయాలాపన

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**





కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తేదీ 7 11 2025 న వందేమాతరం జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం వందేమాతరం జాతీయ గేయాన్ని ఆలపించాలని ఆదేశించారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి వందేమాతరం జాతీయ గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు సిబ్బంది అందరూ పాల్గొన్నారు

# వందేమాతర గీతాలాపన



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) బంకిన్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోరుట్ల ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాలాపన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సుపరెండెంట్ అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సూపర్వైజర్లు సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గేయా ఆలాపన**

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు అనంతరం ఎస్పి మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమన్నారు స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క



చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలన్నారు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు వేణు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో సీనియర్ సిటిజన్స్ హక్కుల పరిరక్షణకు సమస్యల పరిష్కారానికి సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో 10వ జిల్లా సర్వ సభ్యుల ప్రతినిధి మండలి సమావేశం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి ఎన్నికలు 2025-2028 కాలానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన జిల్లా కార్యనిర్వాహక కమిటీని రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ప్రమాణ స్వీకారం చేయించారు ఎన్నికల అధికారిగా తోట గ్యానేశ్వర్ సహాయ ఎన్నికల అధికారిగా పిసీ హన్మంత్ రెడ్డి లు వ్యవహరించారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 46 మంది సీనియర్ సిటిజన్లను నర్సింహా రావు చేతుల మీదుగా సన్మానించారు నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గా గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు గా బొల్లం విజయ్ పూసాల అశోక్ రావు కోశాధికారి గా వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి గా బొబ్బటి కరుణ సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్ ఎండి యాకూబ్ కార్యవర్గ సభ్యులు గా రాజ్ గోపాల్ చారి కే గంగాధర్ దుబ్బెశం స్వామి గంగారెడ్డి బాపురెడ్డి నాయిని సంజీవరావ్ తదితరులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు మాట్లాడు తూ సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా శాఖ



ఏర్పాటు చేయాలని ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని సవరణ జీవో 40 ని రద్దు చేయాలని వయోదికుల హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ను రైల్వే చార్జీల్లో రాయితీని పునరుద్దరణ చేయాలని సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో ఆమోదింప చేయాలని వయోధుకుల సంక్షేమంకు కేంద్రం అధిక నిధులు కేటాయించాలని తదితర 10 డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చౌదరి కోశాదికారి తోట గ్యానేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ ఉపాధ్యక్షులు పిసీ హన్మంత్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్ల మండలాల గ్రామాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు

# నా రాజీనామాకు కారణం కూడా అదే

**-ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం చేస్తున్నాడు**

**-కిబాల అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించాలి**

**-మున్సిపల్ భూమి రక్షణకై జేఏసీ ఏర్పాటు చేయాలి**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు పట్టణంలో సంచలనంగా 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై శ్రావణి స్పందించారు తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా



విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు ఒక దశలో చైర్పర్సన్ గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమన్నారు గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామా కు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారు ఒక దశలో మొదలు పెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేశారు కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారు పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు 1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదన్నారు ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ బొడ్డు పెద్ద గంగారం జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్ జిల్లా కార్యదర్శులు పాత రమేష్ సాంబారి కళావతి సిరికొండ రాజన్న గాదాసు రాజేందర్ మర్రిపల్లి సాగర్ ఇట్యాల రాము కాశెట్టి తిరుపతి గడ్డల లక్ష్మి మామిడాల కవిత బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం 150 వసంతాల పండుగను జరుపుకున్న ప్రభుత్వ బాలికల పాఠశాల.

ప్రధాన ఉపాధ్యాయులు పోడం కాంతారావు.



నర్సంపేట , నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): జాతీయ గేయమైన వందేమాతరం 150 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నందు ఉదయం గం. 10.00 లకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సామూహిక గేయాలాపన చేయడం. గేయాలాపన అనంతరం ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతా రావు మాట్లాడుతూ వందేమాతరం గేయం యొక్క విశిష్టతను, దానియొక్క నేపథ్యన్ని విద్యార్థులకు విశధీకరించడం జరిగింది. వందేమాతర గేయం150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సామూహిక గేయా లాపనకు, సమావేశానికి ప్రిన్సిపల్ పొడెం కాంతారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తయినహొసందర్భంగా 2025 నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలను నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గేయాన్ని రచించారు. ఈ చారిత్రాత్మక గేయం భారత స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించి వందేమాతరం నినాదం స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిందని సామాన్యులను సమరయోధులుగా మార్చిందని తెలుపుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1950 జనవరి 24న రాజ్యాంగ సభ ఈ గేయంలోని తొలి రెండు చరణాలను భారతదేశ జాతీయ గేయంగా స్వీకరించి జాతీయ గీతం "జన గణ మన"తో సమాన గౌరవాన్ని కల్పించిందన్నారు. ఈ ఉత్సవాలు దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందించే లక్ష్యంతో కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వి అరుణకుమారి, బి. సురేష్ కుమార్, యన్. రవీందర్ రెడ్డి, ఎ. రవి, యస్. మల్లయ్య, యల్. భాస్కర్, బి. రాజ మౌళి,యం. రమేష్, ఎ. సుజాత. బి. నిర్మల, కె. స్వామి, యస్ స్వరూప, కె. పద్మ, వి. శ్రీలత, ఎ. దివ్య పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం లో అంతర్జాతీయ కార్యాశాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి.



డిగ్రీ కళాశాలలో కార్యశాల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి.

నర్సంపేట నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట కందుకూరి వీరేశలింగం తియాటిక్ కళాశాల, రాజమండ్రి సంయుక్తంగా ఎడ్యుమెంట్ యు సరయు ఎడ్యుకేషనల్ ప్రో, వెంకట్స్ .టైమ్ అనే సంస్థల సౌజన్యంతో "ఇంటర్నేషనల్ ఇంటెన్సీస్ థీసిస్ రైటింగ్ వర్క్ షాప్" అనే అంశంపై 15 రోజుల అంతర్జాతీయ కార్యాశాలను ఆన్లైన్ విధానంలో కొనసాగించే వర్క్ షాప్ పోస్టర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాల అంతర్జాతీయ స్థాయిలో వర్క్ షాప్ను నిర్వహిస్తున్నందుకు చీఫ్ పాట్రన్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కన్వీనర్ ఎంఎంకే రహీముద్దీన్ లను ప్రత్యేకంగా అభినందించారు. గత రెండు సంవత్సరాలుగా 100% అడ్మిషన్లు సాధించినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తీసుకున్న చొరవ, ప్రణాళికలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగించాలని కళాశాలకు అవసరమైన అభివృద్ధిలో ముందుండి నడుస్తానని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నవీన్ తో పాటు, అధ్యాపకులు ఎం ఎం కె రహీముద్దీన్, డాక్టర్ కందాల సత్యనారాయణ, ఎన్. కమలాకర్, డాక్టర్ రాంబాబు,డాక్టర్ సోమయ్య, ఎస్ రజిత ఎమ్మెల్యేని సన్మానించారు.

# శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): అమీనాబాద్ గ్రామంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. సీతారామ ఉత్సవ కమిటీ గౌరవ సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికలు నిర్వహించారు. శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా కడారి బీరయ్య,, ప్రధాన కార్యదర్శి వురుగొండ కుమార్, కోశాధికారి బర్రి యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా ముస్కు ఐలయ్య, ఉపాధ్యక్షులుగా నార్లాపురం ఐలయ్య పల్లకొండ తిరుపతి, సహాయ కార్యదర్శి గుండెబోయిన బిక్షపతి, ముఖ్య సలహాదారులు కలకోటి వీరభద్రయ్య. పాలకవర్గ సభ్యులుగా మరాఠి శ్రీనివాస్, మురహరి విజయ్, పోతు వీరన్న, అమడగాని చేరలు, సింగర బోయిన రాజు, కద్దురి రాజు, శీలం రాజు, మరాటి రాజు, జన్ను స్వామి, ఆర్గనైజర్ లుగా అమ్మ చిరంజీవి, మెడి రమేష్ లును కమిటీ గౌరవ సభ్యులు మురహరి రవి, కడారి సాయిలు, అమ్మ రాజేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన కడారి బీరయ్య మాట్లాడుతూ పార్టీలకు వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ భక్తి భావంతో దేవుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిగే విధంగా అందరూ సహకరించాలని మీ సహాయ్ సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని తెలిపారు. ఈ కమిటీ ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వందేమాతర గీతానికి 150 ఏళ్ల మహోన్నత చరిత్ర.

డాక్టర్ గొగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం లో వందేమాతర ప్రోగ్రాం జిల్లా కో– కన్వీనర్ వనపర్తి మల్లయ్య ఆధ్వర్యంలో జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల ఆనందమఠ్ లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో బంగదర్శన్ అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడిందని ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చిందని అన్నారు. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయం గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమం లో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ,ముత్యాల శ్రీనివాస్, పానుగోటి రవీంద్రచారి,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం నియోజకవర్గ మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్ర బాబు, కార్యదర్శి చేను నరేష్, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్,తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చదువుతోపాటు విద్యార్థులు ఆటలో రాణించాలి.

ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక.
గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం.
మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి.



ఖానాపురం, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి ):విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటలో రాణించినప్పుడే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వాళ్లమవుతామని మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో తెలంగాణ స్కిల్స్ అకాడమిక్ ట్రైనింగ్ అండ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సంయుక్తంగా వార్షిక పోటీ పరీక్షలను విద్యార్థులకు ఎంఈఓ తో పాటు తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మండల కోఆర్డినేటర్ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే 6–10 తరగతుల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి 55 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలుపుతూ, వీరిలో ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులు ఈనెల 10 జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలో పాల్గొంటారని వారు తెలిపారు. పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సోమలక్ష్మి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు, రవీందర్, మోతీలాల్, శశికుమార్, వీరన్న, శ్రీనివాస్, రవికుమార్, ఎంఆర్సి సిబ్బంది మహేందర్ , రమేష్ , శశిధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ఎదుర్కొనడం కోసం కిశోర బాలికల సంఘాలు

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో వారి సహకారంతో



చెన్నరావుపేట. నవంబర్ 7 ( వుదయం. ప్రతినిధి. )

చెన్నారావుపేట మండలంలోని మండల సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ బాల్యవివాహాలను నిషేధించడంలో కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు మరియు ఏ విధంగా పని చేయాలి మరియు ఎవరి గ్రామంలో అయినా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని మరియు టోల్ ఫ్రీ నెంబర్స్ 181,14567,1930 గురించి తెలియజేశారు. బాలల పరిరక్షణ విభాగం నుండి శ్వేత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు మరియు కొన్ని వాస్తవిక సంఘటన గురించి తెలపడం జరిగింది షేర్ ఎన్జీవో నుండి ప్రశాంతి చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి వివరించి పిల్లల భద్రత గురించి తెలిపారు మరియు బాల్య వివాహాల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపీఎం తిలక్ క్లస్టర్ కోఆర్డినేటర్స్, బాలికలు పాల్గొనడం జరిగింది

# చెన్నారావుపేట కాలనీ స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలేవి



చెన్నరావుపేట నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): నేడు చెన్నారావుపేట మండల కేంద్రంలోని చెన్నారావుపేట కాలనీకి చెందిన గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకోగా ఇట్టి సమావేశంలో గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ చెన్నారావుపేట కాలనీని కలెక్టర్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కాలనీ ప్రజలకి ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల 13 గుంటల చొప్పున భూమిని కేటాయించడం జరిగింది అప్పటినుండి నేటి వరకు వ్యవసాయం చేస్తూ జీవించుకుంటూ అదే ప్రభుత్వం కేటాయించిన స్మశాన వాటిక స్థలం అందాద ఐదు ఎకరాల భూమిని చెన్నారావుపేట గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన వ్యక్తులు ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారు గత 50 సంవత్సరాల నుండి మా పూర్వీకులు ఎవరు చనిపోయిన అట్టి స్థలంలోనే ఖననం చేసేవాళ్లం సమాధులను చూడకుండా పై వ్యక్తులు సమాధులను దున్ని వ్యవసాయం చేస్తున్నారు ఇట్టి విషయమై గతంలో రెవెన్యూ అధికారులకు తెలుపగా వారు వచ్చి చూసి అట్టి స్థలాన్ని సర్వే చేసి మాకు కేటాయిస్తామని చెప్పి కేటాయించలేదు ఇట్టి విషయమై గత నాలుగు నెలల క్రితం స్థానిక తహశీల్దార్ తెలుపగా వారు వారం రోజులలో పరిష్కారం చూపుతా అని చెప్పి నేటికి నాలుగు నెలలు గడుస్తున్నా మాకు ఎలాంటి పరిష్కారం చూపడం లేదు ఈరోజు స్థానిక తాసిల్దార్ కాడికి వెళ్లి అడగగా సోమవారం రండి అని మళ్లీ కాలయాపన చేయుడం జరిగింది. కాబట్టి సోమవారం వరకు ఇట్టి స్మశాన వాటిక స్థలంపై రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపకపోతే తదుపరి రోజు నుండి గ్రామ ప్రజల అందరితో కలిసి రెవెన్యూ కార్యాలయం ముందు రాస్తారోకో మరియు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొంకటి రమేష్, కన్నం ప్రభాకర్, కేశపాక ఏలియా,బర్ల స్వామి, సాదు నర్సింగరావు,బొమ్మ కంటి రాజు, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పలయ్య, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షుడు జంగిలి రాజేష్, కొంకటి రవి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీరామ్ వర్ణిక కూచిపూడి నృత్యప్రదర్శన.



నర్సంపేట నవంబర్ 7 వుదయం ప్రతినిధి.నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజా కార్యక్రమంలో శ్రీరామ్ నవ్య కిరణ్ దంపతుల పుత్రిక శ్రీరామ్ వర్ణిక నృత్య ప్రదర్శన ఎంతో చక్కగా చూపరులను ఆకట్టుకున్నది. అతిపిన్న వయసులోనే ఎంతో చక్కగా ఆలయ ప్రాంగణంలో నాట్య ప్రదర్శన నిర్వహించి మన విలువలకు సంప్రదాయాలకు నిలువుటదంగా నిలిచారు. వర్ణిక చిన్నతనం నుండి ప్రదర్శన మొదలుపెట్టి తన ఐదవ సంవత్సరంలోనే కూచిపూడి నృత్య ప్రదర్శనను పట్టణంలోనే కాకుండా కందంతరాలుగా ప్రదర్శన నిర్వహించినారు. వరంగల్లో ప్రదర్శనని నేర్చుకొని హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, రాయపూర్, వైజాగ్ మొదలైన ప్రాంతాలలో ఇంకెన్నో ప్రదర్శనలు నిర్వహించి అవార్డులు కూడా అందుకున్నారు. వీటిలో స్వర్ణానంది పురస్కారం, బాల నిత్య కళ శ్రేష్ట పురస్కారం, ఇలా ఎన్నో అవార్డులను కూడా గ్రహించినారు. అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్త వారి కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో వర్ణికను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఈశ్వరయ్య, సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు పండించిన పంటను ఎలా అమ్ముకోవాలి మధ్య దళారులక సీసీఐకా

సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.



భూపాలపల్లి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో ఉన్నటువంటి కౌలు రైతులు 45 శాతం ఉంటారు ఒక ఎకరానికి కౌలు 15000 పెట్టుబడి 60000 పెట్టి సాగు చేసుకుంటున్నారు గతంలో వ్యవసాయ అధికారుల ద్వారా మాన్యువల్ ద్వారా కొనుగోలు చేసేది ఇప్పుడు దానికి భిన్నంగా ఉంది తాము పండించినటువంటి పత్తి వడ్లు ఎవరికి అమ్ముకోవాలో తెలవక ప్రభుత్వంస్లాట్ బుక్ చేసుకో మంటుంది కౌలు రైతు ఏ పట్టా పాస్ పుస్తకం తో స్లాట్ బుక్ చేసుకోవాలి . ఎవరికి అమ్ముకోవాలి మధ్యదళారులక లేక సీసీఐకా అని దిక్కుతోచని పరిస్థితిలో పండించిన పంటను ఎవరికి అమ్మాలి అర్థం కాక బోరుమంటున్నారు కానీ ప్రభుత్వం మాత్రం వీళ్ళ పట్ల వివక్ష చూపుతా ఉంది వీళ్ళు పండించిన పంటను మధ్య దళారులకు అమ్ముకొని మద్దతు ధర రాక ఇబ్బంది పడతా ఉన్నారు అసలే అకాల వర్షం కురవడం వలన పత్తి పంట తీవ్రంగా నష్టపోయినది పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై విలవిలాడుతున్నారు ప్రభుత్వం మాత్రం వీళ్లకు ఒక క్లారిటీ మాత్రం ఇవ్వడం లేదు నియోజకవర్గ ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన దాఖలు కానరావడం లేదు తక్షణమే రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పి తెలియజేస్తా ఉన్నాం పైసా జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ ఏఐసి సిటీయు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియల్ అనిల్ రాజేష్ పాల్గొన్నారు.

# బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదగా మహాముత్తారం వరకు రోడ్డు పునర్ నిర్మించాలి .

అజామ్ నగర్ వద్ద మరియు పెగడపల్లి కేశవపురం మధ్య పెద్దవాగుపై ఎత్తైన వంతెన నిర్మించాలి.

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్

భూపాలపల్లి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా బోర్లగూడెం నుండి నరసింగాపూర్ మీనాజీపేట మీదగా ముత్తారం వరకు రోడ్డు పునర్ నిర్మించాలని అదేవిధంగా మరియు పెగడపల్లి, కేశవపురం మధ్య పెద్దవాగుపై ఎత్తైన వంతెన నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ డిమాండ్ చేశారు .వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం మహాముత్తారం మండల కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న పాదయాత్రకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవేందర్ జెండా ఊపి ప్రారంభించారు బోర్లగూడెం నుండి మహాముత్తారం మండలం అరకు 15 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ మాట్లాడుతూ బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదగా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వలన ఆ గ్రామాల ప్రజలు అత్యవసర సేవలు వినియోగించుకుందామంటే అంబులెన్స్ రాక తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్న కనీసం ఈ ప్రాంత ప్రజల సమస్యలు పాలకులు పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు, ఈ గ్రామాల ప్రజల అభివృద్ధి పట్ల ఏమైనా మంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే ఈ సమస్యను పరిష్కరించేవారని వారు విమర్శించారు, ఇప్పటికైనా వెంటనే దంసమైన రోడ్లను పునర్ నిర్మించాలని , ఎత్తైన వంతెనలు లేకపోవడం వల్ల 16 17 గ్రామాల ప్రజలు కొద్దిపాటి వర్షం పడ్డ జిల్లా కేంద్రాన్ని గాని మండల కేంద్రాన్ని గాని లేదా బయటకు వెళ్లాలన్న రాకపోకలు నిలిచిపోతున్నాయని వారన్నారు, వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి మహా ముత్తారం నుండి జిల్లా కలెక్టరేట్ ఆఫీసు వరకు పాదయాత్రలు నిర్వహించి ధర్నాలు చేపడతామని హెచ్చరించారు